# రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

## ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 328 | హైదరాబాద్ | గురువారం 7 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


## 370 ఎ ఆర్టికల్ 370 పునరుద్ధరణపై చర్చలు జరుపాలి.. జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో తీర్మానం



3లో

## కేంద్ర మంత్రి అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ..!



2లో

## అమెరికా ఉపాధ్యక్షుడిగా తెలుగింటి అల్లుడు

2లో

### తొలి రిపబ్లికన్ పార్టీ నేతగా

# డొనాల్డ్ ట్రంప్

రెండు దశాబ్దాల్లో అమెరికా అధ్యక్షుడిగా పాపులర్ ఓటుతో ఎన్నికైన



రెండు దశాబ్దాల్లో అమెరికా అధ్యక్షుడిగా పాపులర్ ఓటుతో ఎన్నికైన తొలి రిపబ్లికన్ పార్టీ నేతగా డొనాల్డ్ ట్రంప్ నిలుస్తారు. నార్త్ కరోలినా, జార్జియా రాష్ట్రాలతోపాటు కీలక స్వింగ్ రాష్ట్రాల్లో మెజారిటీ సాధించి వైట్ హౌస్ దిశగా అడుగులేస్తున్నారు ట్రంప్. నార్త్ కరోలినా, జార్జియా రాష్ట్రాల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి- అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌పై స్వల్ప తేడాతో ట్రంప్ గెలుపొందారు.

2004లో జార్జి డబ్ల్యూష్ బుష్ పాపులర్ ఓటుతో గెలుపొందిన తొలి రిపబ్లికన్ పార్టీ నేత. 2004 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జార్జి డబ్ల్యూ బుష్ 6,20,40,610 ఓట్లతో 286 ఎలక్టోరల్ ఓట్లు పొందితే, సమీప ప్రత్యర్థి డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి జాన్ కెర్రీ 5,90,28,444 ఓట్లు ప్లస్ 251 ఎలక్టోరల్ ఓట్లు పొందారు. గత 20 ఏండ్ల ఎన్నికల డేటా పరిశీలిస్తే 2008లో అత్యంత పాపులర్ 6.95 కోట్ల (52.9 శాతం) ఓటుతో 365 ఎలక్టోరల్ ఓట్లు పొందిన తొలి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా. 2012లో అమెరికా అధ్యక్షుడిగా విజయం సాధించినా ఓటింగ్ శాతం 51.1 శాతానికి, ఎలక్టోరల్ ఓట్లు 332 ఓట్లకు తగ్గాయి. అలాగే, 2016 అధ్యక్ష ఎన్నికల్లో 46.5 శాతం పాపులర్ ఓటు పొందిన డొనాల్డ్ ట్రంప్ కు 304 ఎలక్టోరల్ ఓట్లే లభించాయి. కానీ, ఆయన ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్ 48.2 శాతం ఓట్లు పొందినా అధ్యక్ష పీఠానికి ఎన్నికవ్వలేకపోయారు. ట్రంప్ కంటే హిల్లరీ క్లింటన్‌కు 2.1 శాతం అధిక ఓటింగ్

- మిగతా 2వ పేజీలో



## నా మిత్రుడికి అభినందనలు.. ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతున్నాయి. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాలన్నీ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కు అనుకూలంగానే ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. తాజా ట్రెండ్ ప్రకారం.. ట్రంప్ మెజారిటీ మార్క్ 270 ఓట్లను సాధించారు. దీంతో ట్రంప్‌నకు శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం డొనాల్డ్ ట్రంప్‌కు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. చరిత్రాత్మక విజయం పొందిన నా మిత్రుడికి హృదయపూర్వక అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. 'చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక అభినందనలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు అనుగుణంగా.. భారత్ – అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మన సంబంధాలకు పునరుజ్జీవం

- మిగతా 2వ పేజీలో



## ఢిల్లీకి మూటలు మోసుడు కాదు.. రైతుల గోస చూడు

### సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ హితవు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఢిల్లీకి మూటలు మోసుడు కాదు.. రైతుల గోస చూడమని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే కుట్రలు చేయడం మినహా సీఎం ఒరగబెట్టిందేమీ లేదని ఎక్స్‌వేదికగా పోస్ట్ చేశారు కాగా ఎంబీసీల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని ఎంబీసీ సంచార జాతుల సమితి అధ్యక్షుడు నిర్మల వీరన్న కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి.. బీసీ, ఎంబీసీ, సంచార కులాల సమస్యలపై చర్చించారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ (మైటా) దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరుకానున్నారు. మైటా ప్రతినిధులు బుధవారం కేటీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి

- మిగతా 2వ పేజీలో

# నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు



### అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాం : ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ప్రభుత్వ వసతిగృహాల విద్యార్థులు బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను కలిసి డైట్ చార్జీలు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ, అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇటీవలే 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్టు గుర్తు చేశారు. అలాగే కొత్తగా మెగా డీఎస్సీ నిర్వహించి 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రతీ నియోజకవర్గంలో 20

- మిగతా 2వ పేజీలో

## దక్షిణాది దన్నుతోనే ఉత్తరాది అభివృద్ధి

### తమిళనాడు సీఎం స్టాలిన్



తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దక్షిణ, ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధిపై చర్చకు తెరలేపారు. ఉత్తరాది కన్నా దక్షిణ రాష్ట్రాలే అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని ఆయన అన్నారు. తమిళనాడు నేతృత్వంలో దక్షిణాది రాష్ట్రాలు గణనీయమైన ఆర్థిక ప్రగతిని సాధించి దేశ ప్రగతిలో కీలకమైన పాత్ర పోషించడమే కాక, తద్వారా ఆ ప్రగతి ఫలాలు ఉత్తరాది రాష్ట్రాలకు అందజేస్తూ దన్నుగా ఉన్నట్టు ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్రంలో చేపట్టిన కొంగు బెల్టు యాత్రలో భాగంగా ఆయన మాట్లాడారు. డీఎంకే వ్యవస్థాపకుడు అన్నాదురైను ప్రస్తావిస్తూ ఉత్తరాది వర్థిల్లుతున్నప్పుడు.. దక్షిణాది క్షీణిస్తుందని ఆయన అనేవారని, అయితే ఇప్పుడు దక్షిణాది అభివృద్ధితో విలసిల్లుతున్నదని 20 26లో తాము తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. సీఆర్డీఏ పరిధిని 8,352 చ.కి.మీ కు పెంపునకు ఆమోదం



2లో

# 12న తెలంగాణ స్థానిక పత్రికల డిమాండ్లపై రాష్ట్రస్థాయి సదస్సు

**అక్రిడిటేషన్లు, ప్రకటనల కేటాయింపులో స్థానిక పత్రికలకు తీరని అన్యాయం**

**డబ్ల్యూజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి కంటి శ్రీనివాస్**

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో స్థానిక పత్రికల పట్ల వివక్ష కొనసాగుతోందని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. అక్రిడిటేషన్లు, రేట్ కార్డ్ విషయంలో తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలకు అన్యాయం జరుగుతూ వచ్చిందని ఆరోపించారు. బుధవారం కరీంనగర్ డబ్ల్యూజేఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని స్థానిక పత్రికల యాజమాన్యాలు భావించాయని, అయితే గడచిన పదేళ్ల కాలంలో స్థానిక పత్రికల పరిస్థితులు మరింత దిగజారి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రాపకంతో, పైరవీలతో కొందరు మాత్రమే పెద్ద పత్రికల ముసుగులో లబ్ధి పొందారని, విలువలతో నిత్యం పత్రికలు వెలువరిస్తున్న వారికి మాత్రం తీరని అన్యాయం జరిగిందని అన్నారు.




**12 న స్థానిక పత్రికల హక్కుల సాధనకై సదస్సు**

ఈనెల 12వ తేదీన హైదరాబాద్ నాగోల్ లోని శు భం కన్వెన్షన్ హాలులో 'తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలు- అక్రి డిటేషన్లు- రేటు కార్డు' విషయంలో జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో స్థానిక పత్రికల యాజమాన్యాల నుండి సలహాలు, సూచనలు తీసుకొని వాటిని క్రోడీకరించి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోనున్నట్లు చెప్పారు. స్థానిక పత్రికల యాజమాన్యాలకు గుర్తింపు, గౌరవం దక్కేంతవరకు డబ్ల్యూజేఐపోరాడుతుందన్నారు. స్థానిక పత్రికలకు జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అనునిత్యం ప్రభుత్వంతో ప్రాతినిధ్యం జరుపుతామని స్పష్టం చేశారు. 12వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాల సదస్సుకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పత్రికలు నిర్వహిస్తున్న ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**రాష్ట్ర కమిటీ లోకి...వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా**

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, అక్రిడికేషన్ సమస్యల పరిష్కార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా తాడూరు కరుణాకర్, యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా శివనాద్రి ప్రమోద్ కుమార్, రాష్ట్ర జాయింట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బెజ్జంకి నరేష్ లను నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందజేశారు.



## ముడా స్కామ్‌లో సిద్ధూ విచారణ

ముడా స్థలాల కేటాయింపు కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను లోకాయుక్త పోలీసులు బుధవారం విచారించారు. ఈ కేసులో సిద్ధరామయ్య ఏ1గా ఉన్నారు. లోకాయుక్త పోలీసులు ఇచ్చిన నోటీసుల మేరకు బుధవారం ఆయన విచారణకు హాజరయ్యారు. లోకాయుక్త ఎస్పీ టీజే ఉదేశ్ నేతృత్వంలోని అధికారుల బృందం సిద్ధరామయ్యను రెండు గంటల పాటు విచారించింది. ముడా స్థలాల కేటాయింపులో ఉన్న ఆరోపణలపై ప్రశ్నించింది. తన భార్య పార్వతికి 14 విలువైన స్థలాలను మైసూరు అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ(ముడా) కేటాయించడంలో సిద్ధరామయ్య పాత్రపై ప్రశ్నించినట్టు తెలుస్తున్నది. కాగా, ఈ కేసులో నిందితులుగా ఉన్న సిద్ధరామయ్య సతీమణి పార్వతి, ఆమె సోదరుడు మల్లికార్జున స్వామితో పాటు దేవరాజు అనే వ్యక్తిని ఇప్పటికే లోకాయుక్త పోలీసులు విచారించారు. మైసూరు సమీపంలోని ఓ గ్రామంలో దేవరాజు నుంచి మల్లికార్జున స్వామి భూమిని కొనుగోలు చేసి పార్వతికి బహుమతిగా ఇచ్చారని, తక్కువ విలువైన ఈ భూమిని ముడాకు అప్పగించి, ఖరీదైన 14 స్థలాలను పార్వతి పొందారనే ఆరోపణలతో ఈ కేసు నమోదైంది. కాగా, అసలు ముడాకు అప్పగించిన స్థలం దేవరాజుది కాదని, మల్లికార్జున స్వామి ఈ స్థలాన్ని కొనలేదనే ఆరోపణలు సైతం ఉన్నాయి.

**నాపై తప్పుడు కేసు పెట్టారు: సిద్ధరామయ్య**

లోకాయుక్త పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకూ సమాధానాలు చెప్పానని సిద్ధరామయ్య పేర్కొన్నారు. విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ%ొ% 'ప్రతీది(ముడా స్థల కేటాయింపు) న్యాయబద్ధంగా జరిగింది. బీజేపీ, జేడీఎస్ అబద్ధపు ఆరోపణలు చేస్తున్నాయి. లోకాయుక్త పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాను. నాపై తప్పుడు కేసు పెట్టారు. నేను నిజాలు చెప్పాను. నాపై ఉన్నవి ఆరోపణలు మాత్రమే.' అని పేర్కొన్నారు.



## కేంద్ర మంత్రి అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ..!

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి పవన్ అమిత్‌షాతో సమావేశమయ్యారు. సహకార శాఖ నుంచి నిధుల కేటాయింపు గురించి అమిత్ షాతో పవన్ చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశం ఇరువురి మధ్య చర్చకు వచ్చినట్లు ఏపీ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కేంద్రంలో మాదిరిగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కూటమి ప్రభుత్వమే కొలువుదీరడంతో ఏపీకి కేంద్ర నిధులు వరదలా వస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ సర్కారు బీజేపీ పాలిత రాష్ట్రాలకు, బీజేపీ మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అధిక నిధులు అందిస్తోంది. ఇతర రాష్ట్రాలపై వివక్ష చూపుతోంది. ఈ నేపథ్యంలో ఎన్డీఏలో భాగస్వామి అయిన జనసేన అధినేత ఇవాళ కేంద్ర హోంమంత్రితో భేటీ అయ్యారు.

## నా మిత్రుడికి అభినందనలు.. ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

కల్పించడానికి నేను ఎదురుచూస్తున్నాను. ప్రజల అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ శాంతి, సుస్థిరత్వం కోసం కలిసి పనిచేద్దాం' అంటూ రాసుకొచ్చారు. ఈ ట్వీట్‌కు గతంలో పలు వేదికల్లో ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోదీ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది.

## నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

నుంచి 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. వచ్చే విద్యాసంవత్సరంలోపు వాటిని అందుబాటులోకి తీసుకొస్తాం.. చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయి. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణనందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోంది. విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకుని విద్యలో రాణించాలి" అని వారికి సూచించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నవంబర్ 14న వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయనీ, వాటికి దూరంగా ఉంటూ ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలని వారికి మార్గనిర్దేశం చేశారు సామాజిక న్యాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు, నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో సచివాలయంలో అడుగు పెట్టి, పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రామసాయం రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోసగించిన వ్యక్తి పై పోలీసులకు పిర్యాదు

(ప్రజాతీర్పు ప్రతినిధి : కరీంనగర్ )

భాగస్వామ్య వ్యాపారంలో తనను స్థానిక గణేష్ నగర్ కు చెందిన మహాదేవ ఏజెన్సీస్ యజమాని తణుకు సందీప్ అనే వ్యకి నమ్మించి మోసాగించాడని డని అతని పై చట్ట పరమైన చర్యను తీసుకోవాలని లక్ష్య ల్యాబ్ నిర్వాహకుడు విజయ్ స్థానిక రెండవ టౌన్ పోలీసులకు పిర్యాదు చేసాడు తాను మెడికల్ రంగంలో మార్కెట్టింగ్ చేసుకుంటున్న క్రమంలో తణుకు సందీప్ అనే వ్యక్తి భాగస్వామ్యం లో ల్యాబ్ ఏర్పాటు చేద్దామని దాని నిర్వహణకు సంబంధించిన ల్యాబ్ మిషన్స్ తన వద్ద ఉన్నాయని తన వద్ద ఇరవై ఐదు లక్షలు తీసుకుని తనను మోసగించడమే కాకుండా ఓ చోట రాజకీయ నాయకుడితో బెదిరింపులకు గురిచేస్తూ మానసికంగా వేదిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అలాగేనష్టపోయిన తనకు సహకరిస్తున్న పేరున్న ఓ డాక్టర్ ను కూడా బ్లాక్ మెయిల్ చేస్తున్నారని వాపోతున్నాడు తన కుటుంబానికి సంబందించిన బాగారాన్ని అమ్మి తణుకు సందీప్ కు లక్షలు చెల్లించానని అతడు మోసగించడంతో తన కుటుంబం కూడా ఆందోళన చెందుతుందని సందీప్ ద్వారా తనకు ప్రాణ హాని ఉందని తనకు రక్షణ కల్పించాలని విజయ్ పోలీసులను వేడుకుంటున్నాడు

## ఢిల్లీకి మూటలు మోసుడు కాదు.. రైతుల గోస చూడు

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానపత్రిక అందజేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేండ్ల క్రితం మైటాను ప్రారంభించగా.. ఈ నెల 9న దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నది. దీంతో కేటీఆర్ మలేషియాకు వెళ్లనున్నారు.

## అమెరికా ఉపాధ్యక్షుడిగా తెలుగింటి అల్లుడు

**జేడీ వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి**

**ఏపీ నుంచి వలస వెళ్లిన ఆమె తల్లిదండ్రులు**



అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ (40) ఎన్నికయ్యారు. రచయిత అయిన వాన్స్ 2023 నుంచి ఓహియో సెనేటర్‌గా పనిచేస్తున్నారు. ఆయన తెలుగింటి అల్లుడు. వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి(38) తెలుగమ్మాయి. దీంతో అమెరికా సెకండ్ లేడీ కానున్న మొదటి భారత సంతతికి చెందిన వ్యక్తిగా ఉష నిలవనున్నారు. ఉషా చిలుకూరి తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి. వీరి బాల్యం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలోని వడ్లూరుతో పాటు కృష్ణ జిల్లా పామర్రులో సాగింది. దాదాపు 50 ఏండ్ల క్రితం వీరు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఉష తండ్రి రాధాకృష్ణ(క్రిష్ చిలుకూరి) ఏరోస్పేస్ ఇంజినీర్. తల్లి లక్ష్మి శాన్‌డియాగో యూనివర్సిటీలో ప్రొఫెసర్. వీరికి 1986లో అమెరికాలోని శాన్‌డియాగోలో ఉష జన్మించారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నుంచి ఫిలాసఫీలో మాస్టర్స్ పూర్తి చేసిన తర్వాత ఆమె న్యాయవాద వృత్తిని చేపట్టారు. అక్కడి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జాన్ రాబర్ట్స్, బ్రెట్ కవనాగ్‌కు క్లర్క్‌గా, యేల్ జర్నల్ ఆఫ్ లా అండ్ టెక్నాలజీకి మేనేజింగ్ ఎడిటర్‌గా, యేల్ లా జర్నల్‌కు ఎగ్జిక్యూటివ్ డెవెలప్‌మెంట్ ఎడిటర్‌గా ఆమె పని చేశారు. యేల్ లా స్కూల్‌లో ఆమెకు జేడీ వాన్స్‌తో పరిచయం ఏర్పడింది. 2014లో వీరు వివాహం చేసుకున్నారు. వీరికి ఎవాన్(6), వివేక్(4), మీరాబెల్(2) సంతానం.

## తొలి రిపబ్లికన్ పార్టీ నేతగా డొనాల్డ్ ట్రంప్



(మొదటి పేజీ తరువాయి)

లభించడం గమనార్హం. 2020 ఎన్నికల్లో జో బైడెన్ 51.3 శాతం పాపులర్ ఓట్లు, 306 ఎలక్టోరల్ ఓట్లు పొందారు. డొనాల్డ్ ట్రంప్ 7,42,23,975 ఓట్లూ 232 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకున్నారు. తాజా ఎన్నికల్లో నార్త్ కరోలినా, జార్జియా వంటి కీలక స్వింగ్ రాష్ట్రాల్లో ప్రారంభంలోనే డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యంలో ఉన్నా, అత్యంత కీలకమైన పెన్సిల్వేనియాలో విజయంతో తన ఖాతాలో 19 ఎలక్టోరల్ ఓట్లు సొంతం చేసుకున్నారు. పెన్సిల్వేనియా విజయం వైట్ హౌస్ లోకి ట్రంప్ ఎంట్రీ తేలిక చేసింది. ఇక సంప్రదాయంగా రిపబ్లికన్ పార్టీకి పట్టుగొమ్మలైన టెక్సాస్, ఫ్లోరియాడా రాష్ట్రాల్లో మరింత బలాన్ని ప్రదర్శించడంతో ఎలక్టోరల్ ఓట్ల కౌంటింగ్ లో కీలకంగా మారింది.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. సీఆర్డీఏ పరిధిని 8,352 చ.కి.మీ కు పెంపునకు ఆమోదం

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ పరిధిని 8,352 చ.కి.మీకు పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో బుధవారం కేబినెట్ సమావేశం జరిగింది. 2014-18 మధ్య నీరు, చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపునకు , ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ (ప్రోహిబిషన్)కు, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982 రీఫెల్ బిల్లుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఏపీ జీఎస్టీ (%+ూ% )2024 చట్ట సవరణకు, ఎక్సైజ్ (%జుఇఎఆంవ%)చట్ట సవరణ ముసాయిదాకు సమావేశం ఆమోదం తెలిపింది. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ లక్ష్యాల సాధనకు , పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు మంత్రివర్గ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రులతో పాటు, రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి పాల్గొన్నారు.



# 370 ఎ ఆర్టికల్ 370 పునరుద్ధరణపై చర్చలు జరుపాలి.. జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో తీర్మానం

జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 పునరుద్ధరణపై కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. 2019 ఆగస్ట్ 5న జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అలాగే ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. కాగా, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించే తీర్మానాన్ని జమ్ముకశ్మీర్ ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టారు. 'జమ్ముకశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృతి, హక్కులను కాపాడే ప్రత్యేక హోదా, రాజ్యాంగ హామీ ప్రాముఖ్యతను ఈ శాసనసభ పునరుద్ఘాటిస్తుంది. ఏకపక్ష తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేసింది. జాతీయ ఐక్యత, జమ్ముకశ్మీర్ ప్రజల ఆకాంక్షలు రెండింటినీ కాపాడాలి. ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోసం ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి' అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. మరోవైపు బీజేపీ ఎమ్మెల్యేలు, సభలో ప్రతిపక్ష నేత సునీల్ శర్మ ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు. 'దేశంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేవాలయం (పార్లమెంట్) ఈ చట్టాన్ని ఆమోదించింది'



అని ఆయన అన్నారు. ఈ తీర్మానం ప్రతులను బీజేపీ సభ్యులు చించారు. పేపర్ ముక్కలను వెల్‌లోకి విసిరారు. లంగేట్ ఎమ్మెల్యే షేక్ ఖుర్షీద్ వెల్ లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా మార్షల్స్ అడ్డుకున్నారు. అయితే ఈ గందరగోళం మధ్య స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ ఈ తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. అసెంబ్లీలోని మెజారిటీ సభ్యులు దీనికి మద్దతిచ్చారు. దీంతో ఈ తీర్మానాన్ని సభ ఆమోదించింది. గందరగోళం కొనసాగడంతో 15 నిమిషాల పాటు సభ వాయిదా పడింది.

## పెండ్లికాని ప్రసాదులకు పెండ్లి చేస్తాం ఎన్సీపీ శరద్ వర్గ అభ్యర్థి విచిత్రమైన హామీ



మహారాష్ట్ర బీడ్ జిల్లాలోని పర్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ధంజయ్ ముండేపై పోటీ చేస్తున్న నేషనలిస్ట్ కాంగ్రెస్ శరద్ చంద్ర పవార్ పార్టీ అభ్యర్థి రాజేసాహెబ్ దేశ్‌ముఖ్ అబ్బాయిలందరికీ పెళ్లి చేస్తానని విచిత్రమైన హామీ ఇచ్చారు. ఆయన తన ప్రచారంలో 'నేను ఎమ్మెల్యేగా గెలిస్తే.. అబ్బాయిలందరికీ పెళ్లిళ్లు చేస్తాను. అబ్బాయిలందరికీ ఉద్యోగం ఇప్పిస్తాను' అని హామీ ఇస్తున్నారు. గతంలో రాజేసాహెబ్ దేశ్ ముఖ్ కాంగ్రెస్ బీడ్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు.

# 'గడియారం' గుర్తుపై అజిత్ పవార్‌కు సుప్రీంకోర్టు డెడ్‌లైన్

ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)కి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఇచ్చింది. ఎన్నికల్లో 'గడియారం' గుర్తు వినియోగంపై క్లారిటీ ఇచ్చింది. అయితే ఈ వివాదం ఇంకా కోర్టు పరిశీలనలో ఉన్నట్లుగా 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. అజిత్ పవార్ వర్గానికి గడియారం గుర్తును ఎన్నికల కమిషన్ (ఈసీ) కేటాయించడాన్ని శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ-ఎస్పీ వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను అజిత్ పవార్ వర్గం ఉల్లంఘించిందని, వివాదంపై



స్పష్టత ఇవ్వకుండా గడియారం గుర్తు వినియోగాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ వర్గానికి కొత్త ఎన్నికల గుర్తు కేటాయించాలని బుధవారం సుప్రీంకోర్టులో మళ్లీ వాదించింది. కాగా, న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఇరు వర్గాల వాదనలు విన్నది. అజిత్ పవార్ వర్గం తమ ఆదేశాలను పాటించలేదని బెంచ్ గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆయన వర్గానికి డెడ్‌లైన్ విధించింది. 'గడియారం' గుర్తు వివాదం ఇంకా సుప్రీంకోర్టు పరిశీలనలో ఉందంటూ 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. 'మరాఠీ, హిందీ, ఇంగ్లిష్ వార్తాపత్రికల్లో పబ్లిక్ నోటీసులు జారీ చేసి కోర్టుకు చూపించాలని పేర్కొంది. 'గడియారం' గుర్తును అజిత్ పవార్ వర్గం వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను నవంబర్ 13కు వాయిదా వేసింది. అయితే నవంబర్ 20న ఒకే దశలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

# ట్రంప్‌కు అనుకూలంగా అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు.. భారత్‌కు మేలు చేకూరేనా..?

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతున్నాయి. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాలన్నీ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (%ణశీఅఖ్రీ౧ ౧తీబఎజూ%)కు అనుకూలంగానే ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. తాజా ట్రెండ్ ప్రకారం.. ట్రంప్ మెజారిటీ మార్క్ 270 ఓట్లను సాధించారు. కమలా హారిస్ మాత్రం 214 వద్దే ఆగిపోయారు. అయితే పూర్తి ఫలితాలు రావడానికి కొంత సమయం పడుతుంది. ఈ క్రమంలో అధ్యక్ష పీఠం మాత్రం ట్రంప్‌దే అని అంతర్జాతీయ మీడియా అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ట్రంప్ అధ్యక్ష పదవిని చేపడితే భారత్‌కు మేలు చేకూరుతుందా..? లేదా..? అనేది ప్రస్తుతం తీవ్రంగా చర్చకు వస్తోంది. భారత్ కోణంలో చూస్తే ట్రంప్ అధ్యక్షుడైతే మంచిదా? భారతీయ మూలాలు ఉన్న కమలా హారిస్ అధ్యక్షురాలైతే మేలా? అనే ఆసక్తికర చర్చ భారత్‌తో పాటు ప్రవాస భారతీయుల్లో జరుగుతున్నది. ట్రంప్ గెలిస్తే.. భారత్‌తో సత్సంబంధాలు (%×అ౧ఖు-ఖూ =వశ్రీఛ్ఆశీఅం%) కొనసాగిస్తారా..? లేదా అనేదానిపై చర్చించుకుంటున్నారు. అయితే, ఎవరు గెలిచినా భారత్‌కు ఎలాంటి ఇబ్బందీ లేదన్న వాదనకూడా వినిపిస్తోంది. వాణిజ్యపరంగా భారత్‌కు అమెరికా చాలా కీలకం. భారతదేశ మొదటి 10 వాణిజ్య భాగస్వామ్య దేశాల్లో అమెరికాతోనే మనకు ట్రేడ్ సర్‌ప్లస్ ఉంది. అంటే మనం అమెరికా నుంచి చేసుకుంటున్న దిగుమతుల కంటే మనం అమెరికాకు చేస్తున్న ఎగుమతులే ఎక్కువ. భారత్‌తో వాణిజ్యం గురించి ట్రంప్ పదేపదే మాట్లాడుతున్నారు. దిగుమతులపై భారత్ ఎక్కువగా పన్నులు వేస్తున్నదని ఆయన ఆరోపిస్తున్నారు. తాను గెలిస్తే ఈ పరిస్థితిని మార్చేస్తానని చెప్తున్నారు. ఇది భారత్‌కు కొంత



ఇబ్బందికరమే. మరోవైపు కమలా హారిస్ సైతం అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలను రూపొందించవచ్చు. అయితే, ఇవి మరీ అసాధారణంగా ఉండకపోవచ్చనే అభిప్రాయాలు ఉన్నాయి. ట్రంప్ గెలిచినా, కమలా హారిస్ గెలిచినా చైనాతో మాత్రం కొంత దూకుడుగానే వ్యవహరించవచ్చు. భారత్‌లో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కేంద్రం ఏర్పాటుకు, ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ, అంతరిక్ష, 6జీ మొబైల్ సాంకేతికత, సెమీకండక్టర్ వంటి అధునాతన సాంకేతికతలపై కలిసి పని చేసేందుకు భారత్, అమెరికా ఇటీవలే ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. సాంకేతిక రంగంలో చైనా ఆధిపత్యాన్ని తగ్గించేందుకు ప్రస్తుత బైడెన్ సర్కారు ప్రయత్నించింది. ఈ ఎన్నికల్లో ఎవరు గెలిచినా బైడెన్ పాటించిన విధానాలను కొనసాగించవచ్చు. ఇది పరోక్షంగా భారత్‌కు మేలు కలిగిస్తుంది. గత కొన్ని దశాబ్దాలుగా అమెరికా అధ్యక్షుడిగా ఎవరు ఉన్నా, అధ్యక్షుడు రిపబ్లికన్ అయినా, డెమోక్రట్ అయినా భారత్‌తో మాత్రం సంబంధాలు బలపడుతున్నాయి. ట్రంప్ గెలిచినా, కమల గెలిచినా ఇదే కొనసాగవచ్చు. అయితే, ట్రంప్‌తో మన ప్రధాని మోదీకి మంచి సంబంధాలు ఉన్నాయి. ఇదే సమయంలో కమలా హారిస్‌కు భారతీయ మూలాలు ఉండటం కూడా భారత్‌తో సంబంధాలను బలోపేతం చేయవచ్చు. వలస విధానం విషయంలో ట్రంప్ ఆలోచనలు, విధానాలు కొంత కఠినంగానే ఉంటాయి. ఈ ఎన్నికల్లోనూ ఆయన ఇమ్మిగ్రేషన్ విధానంపై ప్రధానంగా ప్రచారం చేస్తున్నారు. అక్రమ వలసదారులపై ట్రంప్ కఠినంగా వ్యవహరించవచ్చు. భారతీయులకు కీలకమైన హెచ్1బీ వీసాలపైనా పరిమితులు విధించవచ్చనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్‌కు సంబంధించి కమలా హారిస్ విధానాలు కొంత వలసదారులకు అనుకూలంగా ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.




## కాంగ్రెస్ కీలక నిర్ణయం.. హిమాచల్ ప్రదేశ్‌లో అన్ని విభాగాలు రద్దు

కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకున్నది. అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో అన్ని విభాగాలను రద్దు చేసింది. పీసీసీ చీఫ్‌తోపాటు జిల్లా అధ్యక్షులు, బ్లాక్ కమిటీలను కూడా రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. హిమాచల్ ప్రదేశ్ పీసీసీ రాష్ట్ర యూనిట్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలతో సహా మొత్తాన్ని రద్దు చేయాలన్న ప్రతిపాదనకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఆమోదం తెలిపినట్లు అందులో పేర్కొన్నారు. మాజీ సీఎం వీరభద్ర సింగ్ భార్య ప్రతిభా సింగ్ ప్రస్తుతం పీసీసీ అధ్యక్షురాలిగా ఉన్నారు. కాగా, హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు నెలకొన్నాయి. పార్టీ నేతల తీరు వల్ల సొంత ప్రభుత్వం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పార్టీని పూర్తిగా పునరుద్ధరించే ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. మరోవైపు 2019లో కూడా హిమాచల్‌ప్రదేశ్‌లో అన్ని పార్టీ విభాగాలను కాంగ్రెస్ రద్దు చేసింది. అయితే నాడు నియమించిన పీసీసీ అధ్యక్షుడు కుల్దీప్ సింగ్ రాథోడ్ కొంత కాలం ఆ పదవిలో కొనసాగారు. 2022లో ప్రతిభా సింగ్ పీసీసీ చీఫ్ అయ్యారు. ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేసులో కూడా ఆమె ఉన్నారు. అయితే సుఖ్వీందర్ సింగ్ సుఖుకు సీఎం పదవి దక్కింది.




## ట్రంప్‌కు కాంగ్రెస్ పార్టీ అభినందనలు.. సక్సెస్ కావాలని రాహుల్ ఆకాంక్ష..!

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌ను కాంగ్రెస్ పార్టీ అభినందనలు తెలిపింది.'ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం అమెరికాతో కలిసి ముందుకు సాగేందుకు ఎదురు చూస్తున్నాం' అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం పేర్కొన్నారు. లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ.. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టనున్న ట్రంప్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి పాలైన డెమోక్రటిక్ పార్టీ నేత కమలా హ్యారిస్ భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్.. దేశ అధ్యక్ష ఎన్నికల్లో తన డెమోక్రటిక్ పార్టీ ప్రత్యర్థి కమలా హ్యారిస్ పై విజయం దిశగా అడుగులేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికతో అమెరికా-భారత్ మధ్య అంతర్జాతీయంగా బలమైన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం అవుతుంది. దీర్ఘకాలికంగా ప్రజాతంత్ర విలువలు, ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.



## చెక్కతో శాటిలైట్ తయారీ.. తొలిసారి నింగిలోకి ప్రయోగం

తొట్టతొలిసారి కలపతో తయారు చేసిన వుడెన్ శాటిలైట్ ను నింగిలోకి ప్రయోగించారు. భవిష్యత్తులో చంద్రుడు, అంగారక గ్రహాలపై నిర్మించబోయే ఇండ్లకు చెక్కను వాడటానికి అనుకూలంగా ఉంటుందా లేదా అని శాస్త్రవేత్తలు స్టడీ చేయనున్నారు. జపాన్ శాస్త్రవేత్తలు ఆ కలప శాటిలైట్‌ను నిర్మించారు. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్‌లో నుంచి ప్రయోగించిన స్పేస్‌ఎక్స్ రాకెట్ ద్వారా దీన్ని నింగిలోకి పంపారు. జపాన్‌కు చెందిన క్యోటో యూనివర్సిటీ దీన్ని డెవలప్ చేసింది. దీనికి లిగ్నోశాట్ అని పేరు పెట్టారు. లాటిన్ భాషలో కలపకు లిగ్నో అని అర్థం. ఈ చిన్న శాటిలైట్ బరువు కేవలం 900 గ్రాములే. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ కార్గో క్యాప్సూల్ ద్వారా లిగ్నోశాట్ .. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు చేరుకున్నది. భూమి కన్నా అంతరిక్షంలోనే కలప ఎక్కువ కాలం మన్నికగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అక్కడ నీళ్లు, ఆక్సిజన్ ఉండదు కనుక, అది క్షీణించడం కానీ, అంటుకోవడం కానీ ఉండదని భావిస్తున్నారు. 1900 ఆరంభంలో విమానాలను వుడ్‌తో చేశారని, వుడెన్ శాటిలైట్ కోసం ప్రయోగం చేపట్టామని క్యోటో వర్సిటీ ప్రొఫెసర్ కోజి మురాటా తెలిపారు. మంగోలియాకు చెందిన హోనోకీ అనే వృక్ష కలపతో లిగ్నోశాట్ ప్యానళ్లను తయారు చేశారు. అయితే జపాన్ సంప్రదాయ టెక్నిక్‌తో శాటిలైట్‌ను బాక్సులా తయారు చేశారు. ఆ బాక్సుకు కొన్ని స్క్రూలు, అల్యూమినయం భాగాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను జోడించారు. ఆర్నెళ్ల పాటు లిగ్నోశాట్ .. కక్ష్యలో ఉంటుంది. చాలా భిన్నమైన వాతావరణాన్ని ఆ కలప శాటిలైట్ ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి.

# ప్రాణాపాయ సమయంలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్,ఫస్ట్ ఎయిడ్ కీలకం:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

## రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా ప్రతి గ్రామంలో సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ.

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల నవంబర్ 6**

ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు/హెూటల్‌లు/పంక్చర్ షాప్/పెట్రోల్ పంపులు నడిపే వారికి సిపిఆర్ & ఫస్ట్ ఎయిడ్ శిక్షణ,ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణి. ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో మొదటి సారిగా స్పందిచేది ఆ పరిసరాల్లో ఉన్న వివిధ షాప్ లలో ఉన్న వారిని,వారికి సిపిఆర్ & ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన ఉంటే చాలా వరకు ప్రాణాలు కాపడవచ్చు అనే ఉద్దేశ్యంతో రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా జిల్లాలోని రహదారులకు అనుకుని ఉన్న దుకాణాలు/హెూటల్‌లు/పంక్చర్ షాప్/పెట్రోల్ పంపులు మొదలైన వాటిని నడుపుతున్న పౌరులకు కార్డియో పల్మనరీ రిససిటేషన్(సిపిఆర్ ) & ప్రథమచికిత్స (ఫస్ట్ ఎయిడ్ )పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్ప తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నరని,ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుంది అని ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు.ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడం,హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని



తెలిపారు.సోషల్ మీడియాలో చూసి ప్రమాధాలు జరిగినప్పుడు సీపీఆర్, ప్రథమ చికిత్స చేస్తున్నారని దానివలన ఎక్కువ ప్రమాధాలు జరిగే అవకాశం ఉంటాదాని దానికోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ వేలేజ్ కమిటీలో భాగంగా జిల్లాలో ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు/హెూటల్‌లు/పంక్చర్ షాప్/పెట్రోల్ పంపులు నడిపే వారికి సిపిఆర్ &ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇస్తున్నామని అంతే కాకుండా ప్రతి పోలిస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సిపిఆర్ &ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుదని ఎస్పీ తెలిపారు.రోడ్ ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు కాపాడిన వ్యక్తులకి గుడ్ సమ్మరిటన్ అవార్డ్స్ మరియు రివార్డ్స్ అందించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాధాలు జరిగిన సమయాల్లో, స్పృహ తప్పి పడిపోయిన సందర్భంగా ల్లో , ఎండ దెబ్బ తగిలిన సందగర్భాల్లో,పాము కాటుకు గురైన సందర్భాలో, గుండె పోటు వచ్చిన సందర్భాలో ఎలాంటి ప్రథమ చికిత్సలు అందించాలని రెనే హాస్పిటల్ కరీంనగర్, శ్రీ లక్ష్మి నరసింహ హాస్పిటల్ సిరిసిల్ల నుండి వచ్చిన వైద్య నిపుణులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందించిన అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట్,అమృత హాస్పిటల్ వేములవాడ వారిని, సిపిఆర్ %ఞ% ఫస్ట్ ఎయిడ్ ఇచ్చిన రెనే హాస్పిటల్ కరీంనగర్, శ్రీ లక్ష్మి నరసింహ హాస్పిటల్ వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ వసంత్, సి.ఐ లు కృష్ణ,మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, రమేష్, ఎస్.ఐ లు పాల్గొన్నారు.



## ముల్కనూర్ సహకారం మహిళా డైరీలో ఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

**భీమదేవరపల్లి నవంబర్ 6( ప్రజా తీర్పు విలేఖరి )**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని మహిళ సహకార పాల కేంద్రంలో ఎస్సార్ యూనివర్సిటీ లో అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థి, విద్యార్థినిలకు గత 15 రోజులుగా ఉచితంగా పాల ఉత్పత్తి, శుదీకరణపై శిక్షణ ఇస్తున్నారు ముల్కనూర్ సహకార వ్యవసాయ గ్రామీణ పరపతి సంఘంలో పంటలు, వాటి యాజమాన్య పద్ధతి కూడా ఉచితంగా 90 మంది విద్యార్థినీ విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు తమకు ఉచితంగా శిక్షణలు అందిస్తున్న సహకార సంఘం అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, డైరీ జీఎం మారుపాటి భాస్కర రెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు

## గుండెపోటుతో ఒకరు మృతి

### కుటుంబంలో విషాదం

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ ఎల్లారెడ్డిపేట నవంబర్ 6**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుండె పోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అందె చంద్రయ్య (59) అనే వ్యక్తి బుధవారం ఉదయం ఎప్పటిలాగా నిద్ర నుంచి లేచి కాలకృత్యాలు చేసుకుంటుండగా చాతిలో నొప్పి అంటూ కింద పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు పరీక్షలు నిర్వహించి గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. పెద్ద సంఖ్యలు అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతునికి భార్య సుగుణ ఇద్దరు కుమారులు ఉన్నారు.దీంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముతున్నారు.



## గౌతమ్ నగర్ డివిజన్ లో 1కోటి 20 లక్షలు వ్యయంతో RCC పైప్ లైన్ పనులును ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి మరియు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్


**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని న్యూ మిర్జాలగూడా లోని జాతీయ సేవ సంఘ నుంచి చిన్మయీ మార్గ్ వరకు 1కోటి 20 లక్షలు వ్యయంతో RCC పైప్ లైన్ ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి మరియు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో జి ఎచ్ ఎమ్ సి అధికారులు DE లౌక్య, AE దివ్య జ్యోతి మరియు వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం మరియు గౌతమ్ నగర్ డివిజన్ నాయకులు,మహిళా నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జె.లలిత్ మెహన్ కి నివాళులు

**మేడ్చల్ కలెక్టరేట్ ప్రజా తీర్పు ప్రతినిధి :-**

జె.లలిత్ మెహన్ (సీనియర్ అసిస్టెంట్) డిఇఓ ఆఫీస్ పనిచేస్తూ, గత సెప్టెంబర్ నెలలో రోడ్డు ప్రమాదానికి గురై నిన్న ఉదయం మరణించినారు.వారికి ప్రజావాణి నందు హాల్ బుధవారం రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు నివాళులు అర్పించి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో అతని సేవలను కొనియాడుతూ, రోడ్డు పై ప్రయాణించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, టూ వీలర్ వాహనచోదకులైతే విధిగా హెల్మెట్ ధరించాలని. కారులో ప్రయాణించే వారైతే సీట్ బెల్ట్ తప్పనిసరియని. మొబైల్ మాట్లాడుతూ, చూస్తూ డ్రైవింగ్ చేయకూడదని, వేగం కన్నా ప్రాణం మిన్న అని. డ్రైవింగ్ చేసే క్రమంలో ద్రుష్టినంత రోడ్డు పై కేంద్రికరించి, ప్రశాంతంగా ఉంటూ, వేగాన్ని నియంత్రిస్తూ, నిదానంగా డ్రైవింగ్ చేయాలని, ట్రాఫిక్ నియమాలు ప్రతీ ఒక్కరూ తుచా తప్పకుండ పాటించాలని, సురక్షితంగా మీ మీ గమ్యాస్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఇఓ, విజయ లక్ష్మి కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎల్. రాంమోహన్,ఐడిఓసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు

### కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ కర్ణన్

### కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు

### హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ తంగళ్ళపల్లి/ సిరిసిల్ల, నవంబర్ -6**

రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఎన్ హెచ్ ఎం డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల, నేరెళ్ల, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల, పెద్ద బోనాల, ముష్టిపల్లిలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు, తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యం కాంటా వేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్ మాట్లాడారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఆయా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. జిల్లాలో



ఐకేపీ, మెప్మా, పీఏ సీ ఎస్, డీసీఎంఎస్ విభాగాల ఆద్వర్యంలో ఇప్పటికే 248 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీసీఐ ఆద్వర్యంలో దాదాపు ఐదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. వరి, పత్తి పండించిన రైతులు తమ పరిధిలోని కేంద్రాలకు పంట ఉత్పత్తులను తరలించాలని సూచించారు.

**స్టాంప్పింగ్ వేయాలి**

కొనుగోలు కేంద్రాల నుంచి తరలించి ధాన్యం బస్తాలపై సెంటర్ పేరు సరిగ్గా కనిపించేలా ముద్ర వేయాలని ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాల పై వేసిన స్టాంపు లు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ముందుకు వచ్చే రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలని సూచించారు. ఎవరూ ముందుకు రాకపోతే ప్రత్యామ్నాయంగా ఉన్న గోదాములకు తరలించాలని ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఇక్కడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయ్, తంగళ్ళపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్, మెప్మా డీఎంసీ రాజేశం, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతులు నిరాశ చెందవద్దు.

**ప్రజా తీపి బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట నవంబర్ 6**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వడ్ల కొనుగోలు విషయంలో రైతులు అధైర్య పడవద్దు అన్నారు.గత వారం రోజుల నుండి వడ్ల కొనుగోలులో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని రైతులు సంయమనం పాటించాలన్నారు. ఇన్ని రోజులు రైస్ మిల్లర్లకు ప్రభుత్వానికి ఒప్పందం కుదరక ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు. ఇక నుండి ప్రభుత్వం కేటాయించిన పారా బాయిల్ రైస్ మిల్ కానీ రా రైస్ మిల్లు కానీ ధాన్యం సేకరణలో పూర్తిగా రైతులకు సహకరించడం జరుగుతుందన్నారు. సన్న వడ్లు పండించిన రైతులు వడ్లను కొనుగోలు కేంద్రంలో తూకం వేయగానే మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు.వారికి 500 రూపాయల బోనస్ ఇవ్వడంలో ఎలాంటి అనుమానం లేదన్నారు. రైతులు ఒకేసారి తూకం వేయడానికి ప్రయత్నించవద్దని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని వ్యాపార లావాదేవీలన్నీ సక్రమంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డి, డైరెక్టర్ మిండేటి శ్రీనివాస్,బండారి బాల్ రెడ్డి,రైతులు ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఉన్నారు.





## గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనం 26,000 అమలు చేయాలి

### సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల దీక్ష

### నవంబర్ 20 వరకు డిమాండ్లను పరిష్కరించకుంటే నిరవదిక సమ్మెకు వెళతాం

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల నవంబర్ 6**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని వేతనాలకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నెలనెల సిబ్బంది అకౌంట్ లలో జమ చేయాలని తదితర డిమాండ్లతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిఐటియు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్షా కార్యక్రమం కార్యక్రమం చేపట్టి అధికారులకు వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య , కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించిన పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులకు నేరుగా వేతనాలు ఇచ్చే విధంగా వేతనాలను గ్రామపంచాయతీ సిబ్బంది కూడా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడి 60 సంవత్సరాలు గడిచినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయకపోవడం ప్రభుత్వాల దివాలా కోరు విధానాలకు నిదర్శనం అన్నారు. తరాలు మారిన ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ బ్రతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 20వ తేదీలోపు గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు అన్నింటిని పరిష్కరించకుంటే నిరావధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్ , వర్కోలు మల్లయ్య , మహేష్ , శేఖర్ , శ్రీనివాస్ , అంజయ్య , నర్సయ్య , లక్ష్మణ్ , రవీందర్ , రాజు , అనిల్ , పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు మస్జిద్‌లు ఆధ్యాత్మిక కేంద్రాలు

## మస్జిద్ లు సుందరంగా నిర్మించడం కాదు.. నిష్కల్మష మైన మనసుతో నమాజ్ ఆచరించాలి

## మస్జిద్ మదర్సా, ఖాన్ ఖాల పరిరక్షణ ప్రతి ఒక్క ముస్లిం బాధ్యత

## ప్రియదర్శిని కాలనీలో నూతన మస్జిద్ ప్రారంభోత్సవంలో మౌలానా ఉబేదుర్రహ్మాన్ సందేశం

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 6 )



మనిషి జీవన ప్రామాణికతకు మానవళి మనుగడకు మస్జిదులు ఆధ్యాత్మిక కేంద్రాలని అతి సుందరమైన మస్జిదులను నిర్మించడం సులభమైన పని కానీ నిర్మించిన మసీదులలో నమాజ్ ఆచరించే వాళ్లు ఎక్కువగా ఉండేట్లు ప్రతి ముస్లిం చొరవ చూపించినప్పుడే అందమైన జీవితానికి ప్రాముఖ్యత ఏర్పడుతుందని జమియతుల్ ఉలేమా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామీయ ఆధ్యాత్మిక ధార్మిక పండితుడు, మస్జిద్ టీన్ పోష్ ఖతిబ్ మౌలానా ముఫ్తి ఉబేదుర్రహ్మాన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. నగరంలోని బొమ్మకల్ ప్రియదర్శిని కాలనీలో నూతనంగా నిర్మించిన మస్జిదే హాఫీజ్ ఆబిద్ బిన్ యూసఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మౌలానా ఉబేద్ రెహమాన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముస్లిం నిష్కల్మషమైన మనసుతో నమాజ్ ఆచరించినప్పుడే దైవ ప్రసన్నత పొందగలుగుతాడని చెప్పారు. ఏకేశ్వరుడైన టువంటి అల్లాహ్‌కు అత్యంత ప్రీతిపాత్రమైన స్థలంలోనే, మస్జిద్ లు నిర్మాణమవుతా యన్నారు. మస్జిద్ మదర్సా, ఖాన్‌ఖాల యొక్క పరిరక్షణ ప్రతి ఒక్క ముస్లిం పై ఉందన్నారు. నగరంలోని అస్లమీ మస్జిద్ రాజీవ్ చౌక్ చౌరస్తాలో ఉన్న తాజ్ బాదాం మిల్క్ యజమాని అద్నాన్ మొహియుద్దీన్ బిన్ హాఫీజ్ ఆబిద్ తన తండ్రి అబిద్ బిన్ యూసుఫ్ జ్ఞాపకార్థం స్థలం కేటాయించి లక్షలాది రూపాయల ఖర్చుతో నూతన మస్జిద్ ను నిర్మించడం అభినందనీయ మన్నారు. ప్రతి ఒకరు తన తల్లిదండ్రుల స్మారకర్థం జ్ఞాపకార్థం సమాజానికి అన్ని విధాల ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. నూతనంగా నిర్మించిన మస్జిదే హాఫీజ్ ఆబిద్ బిన్ యూసఫ్ ను ఆబాద్ చేయుటకు, మస్జిద్ చుట్టుపక్కల స్థానికులు నమాజుకు రావాలని, నమాజ్ కు దూరంగా ఉన్నవారిని మస్జీద్ కు చేరువ చేయడానికి ప్రతి ఒక్కరూ స్థానికులు కంకణబద్ధులై కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మస్జిద్ ప్రారంభోత్సవం కరీంనగర్ కు చెందిన ప్రముఖ ఇస్లామియా ధార్మిక పండితుడు జమియతుల్ ఉలేమా జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఏతే మాధుల్ హాఖ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, మస్జిద్ ముతవల్లి అద్నాన్ మొహియుద్దీన్, మహమ్మద్ సాద్ మొహియుద్దీన్, నగరానికి చెందిన పలువురు ఇస్లామియా ధార్మిక పండితులు, ఉలేమాలు, పలు మస్జిదుల ముతవల్లిలు, మస్జిద్ల అధ్యక్షులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ అభిలాష.

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 06)

గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భం దాల్చిన వెంటనే మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, హై రిస్క్ గర్భిణులను గుర్తించాలన్నారు. అవసరమైన మందులను అందించాలని తెలిపారు. హై రిస్క్ గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన గర్భస్థ మహిళల మరణాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ గర్భిణులను ఫోన్ల ద్వారా సంప్రదించి వారి ఆరోగ్యంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటికి తగిన సూచనలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి సరిపడిన వైద్య సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. వైద్యాధికారుల సమన్వయ సహకారంతో జిల్లాలో గర్భస్థ మరణాలను నియంత్రించాలన్నారు. ప్రతి గర్భిణీ మహిళకు ఆరోగ్యం, పోషక ఆహార ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. రక్తహీనత నివారణ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలలో హృద్రోగాల నిర్ధారణకై సంబంధిత 2డి ఎకో పరీక్ష నిర్వహించేందుకు అవసరమగు సామాగ్రిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, వైద్యాధికారులు శ్రీనివాస్, సురేష్, సౌమ్య, సరోజ, నయన రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలి.

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ .

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 06)

మత్స్యకారుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం గడ్డెన్న వాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల వదిలే కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం 13 లక్షల ఇరవై వేల చేప పిల్లలను ప్రభుత్వం 100% రాయితీతో పంపిణీ చేస్తుందన్నారు. అయితే గత సంవత్సరం ఇరవై ఐదు లక్షల చేప పిల్లలు వదిలారని, ఈ సారి ఆలస్యం గా పంపిణి చేశారని, ఈ సారి ప్రభుత్వం ప్రాజెక్ట్ కు 25 లక్షల చేప పిల్లలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మత్స్యకారుల పక్షాన పోరాడుతానన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో 364 చెరువుల్లో మూడుకోట్ల 25 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వంమత్స్యకారుల సంక్షేమానికి మరింత రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పంపిణీ ప్రక్రియ ఆలస్యమైనందున అధికారులు త్వరితగతిన చెరువుల్లో చేప పిల్లలను వదలాలని, వారికి మత్స్య సంపద జీవనధారమని సూచించారు.. కార్యక్రమంలో ఫిషరీస్ ఏడి తో పాటు, మత్స్యకార సంఘం నాయకులు, కౌన్సిలర్లు గౌతం పింగ్లే, రావుల సువర్ణ పోశెట్టి, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకే భీమ్రావు, రమేష్, పండిత్ రావు పటేల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట లింగురాం, బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లేష్, నాయకులు తుమ్మొల్ల దత్తాత్రి,తదితరులు పాల్గొన్నారు

## భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది....

### భూగర్భ జలశాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ బాబు.

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 06)

భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ బాబు తెలిపారు. బుధవారం సోఫీనగర్ లోని గురుకుల బాలికల పాఠశాలలో గర్భజలాల ప్రాముఖ్యతపై అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే భూగర్భ జలాల సంరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రజలకు భూగర్భ జలాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షపు నీరు వృధా కాకుండా ఒడిసిపట్టేందుకై ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు. అనంతరం భూగర్భ జలాల సంరక్షణ పై నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డానియల్, హైడ్రాలజిస్టులు సుహాసిని, చంద్రశేఖర్ లు, వ్యవసాయ శాఖ అధికారులు వినోద్, అరుణ్, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర ఇంటింటి కుటుంభ సర్వేకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి,,.

సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సామజిక, విద్యా, ఉగ్యోగ, రాజకీయ మరియు కుల గణనలో భాగంగా సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేకు క్షేత్రస్థాయిలో ఏమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి సర్వే చేస్తున్న తీరును పరిశీలించి ఇంటి యజమానులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. ఈరోజు నుండి 8 తారీకు మూడు రోజులు హౌస్ సర్వే నిర్వహించి యజమానుల పేర్లను నమోదు చేసి ఇంటింటికీ స్టిక్కర్ అతికించడం జరుగుతుందని, 9వ తేదీ నుండి ప్రభుత్వం రూపొందించిన నిర్దిష్టమైన ఫారంలో ఇంటిలోని ప్రతి ఒక్కరి సమగ్ర సామాజిక, విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ మరియు కులగణన నిర్వహించడం జరుగుతుందని ప్రజలు మీకు సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని మీ వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని అన్నారు. ఇంటింటి సర్వే చేసేందుకు జిల్లాలలో 2538 మంది ఎన్యూమరేటర్లను, 252 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని ఈ సర్వేను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీలు, నియోజకవర్గంలో స్థాయిలో ప్రత్యేక అధికారులు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు మరియు జిల్లా ఓవరాల్ గా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈనెలాఖరులోగా సర్వే పూర్తి చేసి ఏరోజుకారోజు సర్వే వివరాలను ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ తాసిల్దార్ వెంకట్ రెడ్డి, సర్వే సూపర్వైజర్, ఎన్యూమరేటర్ ఉన్నారు.



## గురుకులాలని పట్టించుకోని ప్రభుత్వం :రాష్ట్ర నాయకుడు రవి గౌడ్

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల నవంబర్ 6




తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని సిరిసిలోని విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 31 న ఫుడ్ పాయిజన్ జరిగింది అని,మొదట 30మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారు రెండు మూడు రోజుల తర్వాత బాధిత విద్యార్థిని ల సంఖ్య 60 కి చేరిందని అస్వస్థకు గురైన కొంతమంది విద్యార్థులను అక్కడ ఉన్న ఆస్పత్రికి తరలించారు.ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో నిమ్స్‌కు తరలించారు అని,ఎనిమిదో తరగతి చదువు తున్న మహాలక్ష్మి అనే విద్యార్థిని వెంటిలేటర్ పైన చికిత్స పొందుతుందని,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని బాధితులకు అండగా బీ ఆర్ ఎస్ పార్టీ వుంటుంది అని ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నేత విలేకరి సమావేశంలొ మాట్లాడుతూ.. ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కినా 11 నెలల కాలంలో 30 మందికి పైగా విద్యార్థులు మరణించారని 450 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని గిరిజన సంక్షేమ శాఖ విద్యాశాఖ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే అంటి పెట్టుకున్నా కూడా ఇంతవరకు పట్టించుకున్న పాపను పోలేదని విద్యార్థులు అంటే ఈ ప్రభుత్వానికి చిన్న చూపు వుందని గద్దె నెక్కక ముందూ ఒక మాట గద్దే నెక్కక వారి సమస్యలు గాలికి వదిలేశారు అని,హరీష్ రావు వెళ్లి పరామర్శించేదాకా ఇట్టి విషయం అధికారులకు కానీ రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రులకు తెలియకపోవడం చాలా సిగ్గుచేటు అని,విద్యార్థుల పరిస్థితి ఇలా విషమంగా ఉండగా మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులను డైట్ చార్జీల పెంపు పై సీఎం దగ్గరికి తీసుకెళ్లి కృతజ్ఞతలు చెప్పించారని,కానీ ఇలాంటి సంఘటనలు ముఖ్యమంత్రికి కనిపించడం లేదా అని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి పేద బలహీన బడుగు వర్గాల విద్యార్థులను గురుకుల సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సమీక్షించాలని అధికారులతో రివ్యూ చేయించాలని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కోడం వెంకటేష్,అనిల్ గౌడ్,సామల శ్రీకాంత్, నవీన్,సాయి పాల్గొన్నారు.

## ఈనెల 10 నుంచే వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

### ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన వేద బ్రాహ్మణులు, భక్తులు

ప్రజా తీర్పు బీరు వచ్చి సిరిసిల్ల/ ఎల్లారెడ్డిపేట నవంబర్ 6



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 10-11-2024 ఆదివారం నుంచి 15-11-2024 శుక్రవారం వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ను ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ చారి కమిటీ సభ్యులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బాలాలయంలో బుధవారం ఆలయ అర్చకులు నవీన్ చారి పత్యేక పూజలు చేసి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అర్చకులు నవీన్ చారి మాట్లాడుతూ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి అధ్యయనోత్సవ ప్రయుక్త త్రయాహ్నిక భక్తోత్సవము శ్రీ పాంచరాత్ర దివ్యాగమోక్త ప్రకారేణ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈనెల 13 బుధవారం ఉదయం 11 గంటలకు స్వామివారి కళ్యాణం, 15న రథోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిర్ల లింగం గౌడ్, చెన్ని బాబు సీనియర్ రిపోర్టర్ బండారి బాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ద్యాగం నారాయణ, మండల రెడ్డి సంఘ అధ్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, గంట అంజాగౌడ్,పందిర్ల శ్రీనివాస్ గౌడ్,పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, అల్లం శ్రీకాంత్,గంట శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్,నవంబర్ 06(ప్రజాతీర్పు)**

ఇటీవల అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్ ను జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ పూర్తి శక్తితో త్వరగా కోలుకోవాలన్నారు. డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ను పరామర్శించిన వారిలో నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షల రూపాయిల విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ

### ఆర్.డి.ఓ కి ఫిర్యాదు చేసిన శ్రావణ్

**ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**



హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డు లో గల SRSP ప్రధాన కాలువను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి (RDO) గారికి బుధవారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి SRSPకి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణాలు చేపడుతున్నారు ఇప్పటికే చాలా వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేశారు ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడంతో యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు తక్షణమే సదురు నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని లేని పక్షంలో ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత ఉన్నతాధికారులను సంబంధిత శాఖ మంత్రిని కలుస్తామని కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలకు మరియు వివిధ శాఖల కార్యాలయాలకు కేటాయిస్తే ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.



## కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసి వినతి పత్రం అందజేసిన125 ఆదర్శనగర్ కాలనీ సభ్యులు.

**కుత్బుల్లాపూర్,నవంబర్ 06(ప్రజాతీర్పు)**

ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజులరామారంలోని ఆదర్శనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఆదర్శనగర్ కాలనీలో డ్రైనేజీ మరియు సిసి రోడ్లు, వీధిదీపాల తో పాటు ఇతర సమస్యలను మాజీ ఎమ్మెల్యే కి కాలనీ సభ్యులు వివరించారు. సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ బుచ్చిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, శివశంకర్, దయాకర్, కృష్ణ, బాపి రెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, విజయభాస్కర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## లెనిన్ నగర్ లో వింటేజ్ స్టూడియో (మేన్స్ సలోన్)ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్,నవంబర్ 06(ప్రజాతీర్పు)**


కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం లోని లెనిన్ నగర్ వాసులు అఖిలేష్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న (వింటేజ్ స్టూడియో మేన్స్ సలోన్) ను ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో బస్తీ జనరల్ సెక్రటరీ రాజ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బి . శ్రీనివాస్ చారీ, శ్యామ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

### – సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబరు 06**



టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ ఎం. ఆర్. పి.రేట్లు అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సిండికేట్, బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలినీ ఇల్లందు ఎక్సైజ్ ఎస్ఐ కి 24/ 10/ 2024 గురువారం నాడు ఫిర్యాదు చేయడం జరిగింది ఫిర్యాదు చేసినప్పటికీ ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న సిండికేట్ వ్యవస్థ బెల్టు షాపులు యధావిధిగా అలానే ఉన్నాయి కాబట్టి వారిపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకపోవడం వలన సేవాలాల్ సేన ఆధ్వర్యంలో 8 /11/ 2024 శుక్రవారం నాడు జరిగే ముట్టడి కార్యక్రమానికి సేవాలాల్ సేన నాయకులు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఇల్లందు పట్టణంతో పాటు టేకులపల్లి, గుండాల, పలు మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయాని. లైసెన్స్ షాపులకు అనేక ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనాలకు తూట్లు పొడుస్తూ ధనార్జనే ధ్యేయంగా ఇల్లందులో ఇతర మండల కేంద్రాలలో ప్రత్యేక గోడలను ఏర్పాటు చేసి, వైన్ షాపుల్లో అమ్మవలసిన మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. సిండికేట్, బెల్ట్ షాపుల యాజమాన్యం కుమ్మక్కై ఒక్కొక్క క్వాటర్, బీరు బాటిల్లపై సుమారు 50 నుండి 60 రూపాయలు అదనంగా మద్యం ప్రియులపై భారం మోపుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. మద్యాన్ని అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన, ఆదివాసి, దళిత, కూలి, కార్మిక తదితర వర్గాల ప్రజలపై అధిక భారం పడుతుంది. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి, ఇల్లందు మండలలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఇక్కడ 1/70 యాక్టు, పిసా చట్టాలు అమల్లో ఉన్నా. ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలో, ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లాగా వెలిశాయి. నిరక్షరాశులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో మరియు మారుమూల గ్రామాలలో వీధి, వీధినా అర్ధరాత్రి సమయంలో కూడా మద్యం లభిస్తుంది. దీని వలన ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో, కుటుంబాలలో గొడవలకు దారి తీస్తున్నాయి. కావున సిండికేట్ దళారి వ్యవస్థను రద్దు చేసి, వారి ఆగడాలను అరికట్టాలని,.. లైసెన్స్ వైన్ షాపులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరకే మద్యాన్ని ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి వైన్స్ షాపుల్లో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల జరగబోయే పరిణామాలకు సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ ,జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జర్పుల లాలు నాయక్ బోడ శేఖర్ స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4200 ఎకరాలకు సాగునీరు

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 06)**

పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4200 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తెలియజేశారు. బుధవారం లోకేశ్వరం మండ లంలోని పిప్రి గ్రామం లో పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా అయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 58కోట్లు మంజూరు కాగా అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు.పిప్రి పేరున ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ఆ గ్రామానికే నిధులు కేటాయించ లేద న్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వం తో కొట్లాడి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానన్నారు. మొత్తం రూ.77 కోట్ల నిధులతో పనులు చేపడతా మన్నారు. రైతంగా సంక్షేమ మే తన ధ్యేయమని తలాపున ఉన్న గోదావరి జలాలను వినియో గించుకోని మన ప్రాంతం సస్యశ్యా మలం అయ్యేందుకు ముందుకు సాగుతానన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిస్థాయి లో పూర్తయితే పిప్రి,లోకేశ్వరం, నగర్ బాగాపూర్, ధర్మోరా, గోడిసేరా, రాయపూర్ కాండ్లి, మోలా గ్రామాల్లో 4200 ఎకరాల భూమికి సాగునీరు అందు తుందన్నారు. ప్రతి గుంటకు సాగునీరు అందిం చడమే తన ధ్యే యమన్నారు. ఇప్పటివరకు పాలకులు సాగు నీటిపై దృష్టి సారించకపోవడం మన దురదృష్టం అన్నా రు. రైతులంతా సంఘటితంగా ఉండి లిఫ్ట్ ఇరిగే షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..



**ఎమ్మెల్యేకు పిప్రి గ్రామస్తుల సత్కారం**

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిప్రి గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రభుత్వం నుండి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా స్వాగతించి, ఆయనకు సత్కరించారు.. ఎమ్మెల్యే చొరవతో తమ చిరకాల వాంఛ తీరిందని, 400 ఎకరాలకు సాగునీరు అందితే తమ గ్రామం సస్యశ్యామలమవుతుందన్నారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పటేల్ కు రైతాంగం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ అపర భగీరథు డి లా వ్యవహరిస్తూ సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారిం చడం ఇక్కడి రైతులు చేసుకున్న అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పి ఏ సి చైర్మన్

**వివేకానంద నగర్ ,నవంబర్ 06 (ప్రజాతీర్పు)**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం 21వ సంవత్సరం వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, ప్రసాద్ దేవాలయ కమిటీ అధ్యక్షులు గుందడి రవికుమార్ కాలనీ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు కార్యదర్శి రాంచందర్రావు తాండవ కృష్ణ, జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ , చంగల్ రెడ్డి, వెంకటేశ్వరరావు , సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ వంశీ కుమార్ తదితరులు పాల్గొన్నారు ప్రత్యేక పూజా కార్యక్రమం లో రవికుమార్ దంపతులు నిర్వహించారు అనం తరము అన్న ప్రసాద కార్యక్రమము జనంపల్లి పురేం దర్ రెడ్డి సునీత దంపతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అధ్యక్షుల వార్లు తెలియజేశారు



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పలు గ్రామాలని అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి :-**

రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం కీసర మండలం లోని రాంపల్లి దాయర, గోధుమకుంట, శామీర్ పేట్ లోని అంతాయిపల్లి లలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వే పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని ఎంపిడిఓ లకు సూచించారు. ఇక్కడ ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని



నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలను సూచించారు. కలెక్టరు ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో తదుపరి వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా తెలపాలన్నారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరవుతున్నారా అని ఎంపిడిఓ గ్యాం నాయక్ ను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టరు నేరుగా అడిగి తెలుసుకొని, స్టిక్కర్ అతికించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ డెవలప్ మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, కీసర ఎంపిడిఓ గీన్యా నాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తి, తహసీల్దారు అశోక్ కుమార్, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినప్పటికి.. తల తెగినప్పటికి దళితులకు అండగా ఉంటా

9న టెంట్ వేసుకొని ఇంటి వద్ద ఉంటా దరఖాస్తులు ఇవ్వండి

దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వం

రైతు పండించిన ప్రతి గింజ కొనాలి, బోనస్ ఇవ్వాలి

ప్రభుత్వంపై నమ్మకం లేకనే ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకుంటున్నారు

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెల్లడి



**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

దళిత బంధు విషయంలో తన ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హుజురాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పాయిలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజురాబాద్ లోని సుమారు 20వేల కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తుందన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో పాటు తనపై కూడా కాంగ్రెస్ నాయకులు కావాలని బదనాం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలు పలుమార్లు దళిత బందు పై ప్రభుత్వాన్ని నిలదీశానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. దళిత బంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని, వెంటనే నియోజకవర్గంలోని దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 9న తాను హుజురాబాద్ లోని ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు. దరఖాస్తులను కలెక్టర్ వద్దకు స్వయంగా తానే తీసుకువెళ్లి కలెక్టర్కు అందజేస్తానన్నారు. ఈనెల 20 లోపు దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు. ఒక్కో రైతు క్వింటాల్ పై 900 రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని మిగిలిన 60% రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సన్న వడ్లను గుర్తించేందుకు కొత్తగా మిషన్లు తీసుకువచ్చి దానిలో ఒక గింజను వేసి నిర్ధారించడం ఎంతవరకు సరైందని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో 90% దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు. రైతులను రుణమాఫీ, బోనస్, రైతు బీమా, రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దిగముంచిందన్నారు. రైతులు ప్రభుత్వానికి అమ్మిన వడ్లకు కూడా డబ్బులు ఇస్తారో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే పత్తి పండించిన రైతులకు కూడా 7000 నుంచి 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 5000 కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ కొండ్ర నరేష్, తొగరు సదానందం, మారపల్లి సుశీల, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## బారాస భద్రాచలం మండల కన్వినింగ్ కమిటీ ఎన్నిక....!

### భద్రాచలం కన్వీనర్గా ఆకోజ్ సునీల్....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,, సందీప్,నవంబర్ 06**

భారత రాష్ట్ర సమితి భద్రాచలం మండల కన్వీనర్ కమిటీని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బుధవారం ప్రకటించారు. గత నెలలోనే అన్ని కమిటీలను రద్దు చేస్తూ రేగా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే ఈ తరుణంలో భద్రాచలం కన్వీనర్ గా ఎవరిని నియమిస్తారా అన్న ఉత్కంఠకు తెరదించుతూ భద్రాచలం బారాస కన్వీనర్ గా ఆకోజ్ సునీల్ కన్వీనర్ గా రేపాక పూర్ణచంద్రరావుని కో కన్వీనర్ గా ప్రకటిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శిగా పనిచేసిన సునీల్ ఆ పార్టీకి రాజీనామా చేసి బారాసాల్లో చేరిన విషయం తెలిసిందే చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ నాయకత్వ బాధ్యతలు చేపట్టిన సునీల్ బారాసాలు చేరిన అతి కొద్ది కాలంలోనే కన్వీనర్ గా ఎదగటం పట్ల పలు రాజకీయ ప్రముఖులు అభినందిస్తున్నారు.

**నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెడతా సునీల్ బారాస కన్వీనర్....**

భారత రాష్ట్ర సమితి భద్రాచలం కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు రేగకాంతరావుకి పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కి అదేవిధంగా భద్రాచలం నియోజవర్గ సీనియర్ నాయకులు మాని రామకృష్ణ తుమ్మలపల్లి ధనేశ్వర రావు తదితర నాయకులకు కృతజ్ఞతలు. పార్టీ నాయకత్వం నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను. 6 గ్యారంటీల మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి పాత కొత్త నాయకులను కలుపుకొని ప్రతిపక్ష పాత్రను పోషిస్తాం భద్రాచలం పట్టణంలో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజలను కార్యకర్తలు కలుపుకొని పోరాటాల రూపొందించి ముందుకు వెళ్తాం.



## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు నదిలో దూకి ఆత్మహత్యయత్నం

### తండ్రి కూతురు గల్లంతు.

### తల్లిని కాపాడి ఒడ్డుకు చేర్చిన స్థానికులు

### కొనసాగుతున్న గాలింపు చర్యలు

### అప్పుల బాధ తట్టుకోలేక కఠిన నిర్ణయం

### మూడు లక్షల రుణా అప్పుకు వడ్డీ చక్ర వడ్డీతో వేధింపులు

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 06)**



పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం సమీపాన పుణ్య నది గోదావరి ఉండగా బుధవారం సాయంత్రం సమయంలో నిజామాబాద్ పట్టణానికి చెందిన న్యాల్కల్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు తమ కూతురుతో కలిసి బాసర పుణ్యక్షేత్రానికి చేరుకొని గోదావరి వద్ద స్కూటీపై వచ్చి నది పక్కన స్కూటీ ఆపి వంతెన నుండి ముగ్గురు దూకి ఆత్మహత్యకు ప్రయత్నించారు. అక్కడున్న స్థానికులు గమనించి గజ యితగాళ్లతో గాలింపు చర్యలు కొనసాగించగా తల్లి క్షేమంగా బయటపడగా తండ్రి నీట మునిగి చనిపోయైడు. కూతురు కనిపించకపోవడంతో పోలీసుల గజ ఈతగాళ్లు రాత్రి వరకు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు ఈ నేపథ్యంలో బాసర గోదావరి నదికి వచ్చి పుణ్యస్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకోని వారు ఈ సంఘటనకు పాల్పడ్డారు.తండ్రి కూతుళ్లు నీళ్లలో గల్లంతు కాగా తల్లిని మాత్రం ప్రాణాపాయం నుండి బయటపడింది.

**ఈ ఘటనకు కారణం అప్పుల బాధనే**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాల్కల్ రోడ్లు ఉప్పల్ నుంచి వేణు అతని భార్య అనురాధ కూతురు పూర్ణిమ ఉంటున్నారు వేణు స్థానికంగా చిరు వ్యాపారం చేస్తూ కుటుంబ భారాన్ని పోషిస్తున్నాడు వ్యాపారం కోసం గంజ్ మార్కెట్లో రోషన్ వికాస్ దగ్గర వేణు రూపాలు 3 లక్షల దాకా అప్పు చేశాడు ఈ మొత్తానికి వడ్డీ చక్రవడ్డీ కట్టాలని రోషన్ వికాస్ వేధింపులకు గురి చేయడంతో డబ్బులు చెల్లించకపోతే మనుషులను పంపించి వేణు భార్య కూతురును వ్యవస్థరాలను చేస్తామని వేణు బెదిరించినట్లు వెల్లడి.

**పోలీసులకు ఫిర్యాదు కేసు నమోదు**

ఓవైపు వ్యాపారం అనుకున్నంత సాగకపోవడం మరోవైపు వడ్డీ వ్యాపారులు వేదంపులు ఈ క్రమంలో వేణు మనస్థాపానికి గురయ్యారు అనర్థ ఆలోచనలతో భార్య బిడ్డలతో కలిసి ఆత్మహత్య శరణ్యం మని నిర్ణయించుకుని ఇందులో భాగంగా బుధవారం ఉదయం బాసర చేరుకొని గోదావరి నదిలో దూకారు కాక స్థానికులు రక్షించడంతో ప్రాణాలతో బయటపడ్డ అనురాధ అప్పుల వాళ్ల వేధింపులను బయట పెట్టింది ఆమె ఫిర్యాదు మేరకు ముధోల్ సిఐ మల్లేష్ బాసర ఎస్సై గణేష్ కేసు నమోదు చేసుకుని గల్లంతైన కూతురు కోసం ప్రత్యేక పడవలు పోలీసులు స్థానిక గజతగాళ్ల గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు

**బాసర గోదావరి వంతెన వద్ద రక్షణ కవచం చేపట్టాలి**

ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ. గత ఆరు సంవత్సరాల నుండి దాదాపు 100కు పైగా ఆత్మహత్యలు చేసుకోగా 11 నెలలో 28 మంది వివిధ కారణాలవల్ల కొందరు యువకులు జంటలు ఆత్మహత్యలకు పాల్పడి ఉంటారని గోదావరి వంతెన నుండి మొదటి ఘాట్ వరకు నిజాంబాద్ జిల్లా ఎంచా నుండి వంతెన మార్గాన ప్రత్యేక కవచం ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో నిఘనిడా పెట్టాలని ఇక్కడ ఎవరైతే అనుమానస్పదంగా తిరుగుతూ ఉంటారు వారిని కౌన్సిలింగ్ ఇవ్వాలని ఇప్పటికే స్థానిక పోలీసులను ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు వీరి వెంట ముధోల్ ఎస్సై సాయికుమార్ బాసర ఎస్సై గణేష్ పోలీసులు పలువురు ఉన్నారు.






## ఇల్లందు బస్సు డిపోనుండి ప్రయాణికులకు తగ్గ బస్సులను నడపాలి : చంద్ర అరుణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్,నవంబర్ 06**

ఇల్లందు బస్ డిపోకు కొత్త బస్సులు నడిపించాలని కోరుతూ సి పి ఐ (ఎం ఎల్)మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో ముందు ధర్నానిర్వహించారు అనంతరంపార్టీ పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర నాయకురాలు, చంద్ర అరుణ, పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి రేస్ బోస్, పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు బస్ డిపోకు ప్రయాణికులకు సరిపడా బస్సులు లేక వచ్చిన అరకొర బస్సులకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డొక్కు బస్సులను రద్దుచేసి కొత్త బస్సులను ఇల్లందు డిపోకు కేటాయించాలన్నారు. ఇల్లందు నియోజకవర్గంలోని రోమ్ పేడ్ మిట్టపల్లి ధర్మార తండా మసివాకు మాణిక్యరం చెట్టుపల్లి, మామిడిగూడెంకు, బస్సు కేటాయించాలన్నారు. టేకులపల్లి మండలంలోని బోడు, పాతర్లగడ్డ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఇల్లందు మండలంలోని రాఘబోయినగూడెం మోట్ల గూడెం చీమలపాడు వరకు బస్సు లేఖ ప్రజలు నాన ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు.ఇల్లందు నుండి గుండాల మీదుగా పసర ఇల్లందు నుండి నర్సంపేట వరంగల్ వరకు మహిళలకు ఇల్లందు నుండి హైదరాబాదుకు ఎక్స్ప్రెస్ బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఇల్లందు బస్సు డిపో ని అభివృద్ధి చేయాలి డీజిల్ బంకు ఏర్పాటు చేస్తూ బస్సు మెకానిక్ నీ కూడా కేటాయించాలని వారన్నారు. ఈ ధర్నాలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, పి ఓ డబ్ల్యు మహిళా సంఘం కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎదలపల్లి సావిత్రి, ఇల్లందు పట్టణ నాయకులు శేషయ్య ఎస్డి రంజాన్ వేముల గురునాథం టి.యు.సి.ఎల్ .ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, సీతారాములు వెంకన్న పాండు పాల్గొన్నారు,



## సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

**వివేకానంద నగర్,నవంబర్ 06(ప్రజాతీర్పు)**

శేరి లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వార్డ్ ఆఫీస్ బాగ్ అమీర్ నుండి ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటా సర్వే) ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ సి ఓ పాపా గౌడ్ తో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీమతి మాధవరం రోజా దేవి రంగారావు.కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి గడప గడపకు వెళ్లి సుమారు 55 అంశాలకి వివరాలను సేకరించాలి కావున ఓపికతో సమగ్రంగా నిజాయితీతో తీసుకొని వాళ్లకి రాబోయే రోజుల్లో ఉపయోగపడే విధంగా చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ, సిఓ పాప గౌడ్, సర్వేలో పాల్గొనవలసిన వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం అభినందనీయం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ యాదవ్

**ఎండపల్లి, నవంబర్06( ప్రజా తీర్పు ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడం అత్యంత హర్షనీయ మని, ఈ కులగణన లో భాగంగా బీసీ కులాలకు చెందిన ప్రజా ప్రతిని ధులు ముఖ్యంగా ప్రజలు, యువ కులు, విద్యార్థులు, ఉద్యోగులు, బీసీ మేధావులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని బీసీల హక్కులను కాపాడుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ యాదవ్ సూచించారు.

## అంబారి పేటలో గాలికుంటు నివారణ టీకాలు

**ఎండపల్లి, నవంబర్06( ప్రజా తీర్పు ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో 21 వ అఖిల భారత పశుగణన కార్యక్రమం లోభాగంగా( ఆర్ ఎల్ యు ) సెంటర్ వద్ద 284 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడంతో పాటు, అలాగే గ్రామంలో ఇంటింటి కి వెళ్లి పశు గణన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డా. బూర మనోజ్ కుమార్,వెటర్నరీ అసిస్టెంట్ శాఖాపురం రాజేందర్, ఆఫీస్ సబార్డినేట్ లు కె. కుమార్ నవీన్, లక్ష్మి, ఎండి. జిలాని, రమణ లతోపాటు గ్రామ రైతులు ముచ్చర్ల శంకర్ యాదవ్, అల్లంల మహేష్, కిన్నెర కనకరాజు, గోలే సురేష్ పాల్గొన్నారు.



## ఓపెనర్‌గా రాహుల్!
## అనధికారిక టెస్టులో ప్రయోగం



ఆస్ట్రేలియా పర్యటన కంటే ముందే అక్కడకు వెళ్లిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్.. గురువారం నుంచి ప్రఖ్యాత మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ) వేదికగా ఆసీస్ 'ఏ'తో జరుగబోయే అనధికారిక రెండో టెస్టులో భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. ఈనెల 22 నుంచి కంగారూలతో తొలి టెస్టు జరగాల్సి ఉండగా ఆ మ్యాచ్‌కు సారథి రోహిత్ శర్మ అందుబాటులో ఉండేది అనుమానమేనన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో యశస్వీ జైస్వాల్‌కు జంటగా రాహుల్‌ను ఆడించాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే రాహుల్‌ను ముందుగానే ఆస్ట్రేలియాకు పంపిన మేనేజ్‌మెంట్.. గురువారం మ్యాచ్‌లో అభిమన్యు ఈశ్వరన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ఆరంభించే బాధ్యతలను రాహుల్‌కు అప్పజెప్పినట్టు సమాచారం. బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో విఫలమైన రాహుల్.. న్యూజిలాండ్‌తో బెంగళూరు టెస్టులో ఆడినా ఆ మ్యాచ్‌లో విఫలమై తర్వాతి రెండు టెస్టులకూ బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఈ నేపథ్యంలో అనధికారిక టెస్టులో అతడు ఏ మేరకు రాణించగలడు? అనేది ఆసక్తికరంగా మారింది. ఓపెనర్‌గా రావడం రాహుల్‌కు కొత్తేం కాదు. 2015-23 మధ్యకాలంలో 75 ఇన్నింగ్స్‌లలో ఓపెనర్‌గా వచ్చిన రాహుల్.. 34.94 సగటుతో 2,551 పరుగులు సాధించాడు. కేఎల్ రాహుల్‌తో పాటు ధ్రువ్ జురెల్ కూడా ఆస్ట్రేలియా పయనమవగా తొలి మ్యాచ్‌లో బాల్ టాంపరింగ్ ఆరోపణలు ఎదుర్కున్న ఇషాన్ కిషన్ స్థానంలో అతడిని ఆడించే అవకాశాలున్నాయి.

# యశస్వీ, పంత్ ముందుకు.. 8 స్థానాలు కోల్పోయిన కోహ్లీ



స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో వైఫల్యానికి భారత స్టార్ ఆటగాళ్లు మూల్యం చెల్లించుకున్నారు. మూడు టెస్టుల సిరీస్‌లో ఒకే ఒక అర్ధ శతకంతో నిరాశపరిచిన కెప్టెన్ రోహిత్ శర్మ మాజీ సారథి విరాట్ కోహ్లీ లు ర్యాంకింగ్స్ వెనకబడ్డారు. ఐసీసీ బుధవారం ప్రకటించిన పురుషుల టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో విరాట్ ఏకంగా 8 స్థానాలు కోల్పోయాడు. ఒకప్పుడు నంబర్ 1 ర్యాంకలో నిలిచిన రన్ మెషిన్ ఇప్పుడు 22వ ర్యాంకులో ఉన్నాడు. ఇక హిట్‌మ్యాన్ సైతం పలు స్థానాలు దిగజారి 26వ స్థానంలో నిలిచాడు. సొంతగడ్డపై ముగిసిన టెస్టు సిరిస్‌లో కివీస్ బౌలర్లను ఉతికేసిన ఓపెనర్ యశస్వీ జైస్వాల్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ మాత్రం తన ర్యాంకు మెరుగుపరుచుకున్నారు.

## టైటాన్స్ అదుర్స్
## తమిళ్ తలైవాస్‌పై ఉత్కంఠ విజయం



ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)లో మరోపోరు అభిమానులను కట్టిపడేసింది. గచ్చిబౌలి స్టేడియం వేదికగా బుధవారం హోరాహోరీగా సాగిన పోరులో తెలుగు టైటాన్స్ 35-34 తేడాతో తమిళ్ తలైవాస్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. పీకేఎల్-8వ సీజన్ తర్వాత తలైవాస్‌పై టైటాన్స్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. టైటాన్స్ తరఫున స్టార్ రైడర్ పవన్ సెహ్రావత్ 12 పాయింట్లతో అదరగొట్టగా, అశిష్ నార్వల్(9), విజయ్ మాలిక్(4) ఆకట్టుకున్నారు. మరోవైపు తలైవాస్ జట్టులో సచిన్ 17 పాయింట్లతో టాప్‌స్కోరర్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు. పీకేఎల్‌లో 1000 పాయింట్ల క్లబ్‌లో సచిన్ తాజాగా చేరాడు. వరుసగా హ్యాట్రిక్ విజయంతో టైటాన్స్ 21 పాయింట్లతో 4వ స్థానంలోకి దూసుకురాగా, తలైవాస్ 21 పాయింట్లతో మూడులో ఉంది. మరో మ్యాచ్‌లో యూ ముంబా 42-40తో పాట్నా పైరేట్స్‌పై విజయం సాధించింది.

## హైదరాబాద్ 261/5



కెప్టెన్ రాహుల్ సింగ్ (66), వికెట్ కీపర్ రాహుల్ రాధేశ్ (43 బ్యాటింగ్) ఆదుకోవడంతో రాజస్థాన్‌తో జైపూర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో హైదరాబాద్ తొలిరోజు 5 వికెట్ల నష్టానికి 261 పరుగులు చేసింది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (40) రాణించాడు. రాధేశ్‌తో పాటు అజయ్‌దేవ్ గౌడ్ (34 నాటౌట్) క్రీజులో ఉన్నారు.

## సెంచరీలతో రెచ్చిపోతున్న అయ్యర్.. తొలి డబుల్ కొట్టేస్తాడా?



దేశవాళీ క్రికెట్‌లో పాపులర్ అయిన రంజీ ట్రోఫీలో భారత జట్టు స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ ంచ్చిపోతున్నాడు. గత సీజన్‌లో విఫలమైన అయ్యర్ ఈసారి వరుస సెంచరీలతో కదం తొక్కుతున్నాడు. ముంబై తరఫున వరుసగా రెండు మ్యాచుల్లో శతక గర్జన చేసిన అయ్యర్ సెలెక్టర్లకు సవాల్ విసిరుతున్నాడు. మహారాష్ట్రపై రాణించిన అయ్యర్.. బుధవారం ఒడిశా బౌలింగ్ యూనిట్‌పై విరుచుకుపడి వంద కొట్టేశాడు. మహారాష్ట్రపై సెంచరీతో (142 పరుగులు) ఫామ్‌లోకి వచ్చిన అయ్యర్ ఒడిశా బౌలర్లకు చుక్కలు చూపించాడు. బౌండరీలతో విధ్వంసం సృష్టిస్తూ 101 బంతుల్లోనే మూడంకెల స్కోర్ అందుకున్నాడు. సెంచరీ తర్వాత కూడా జోరు చూపిన అతడు 152 పరుగులతో నాటౌట్‌గా నిలిచి.. తొలి డబుల్ సెంచరీ దిశగా దూసుకెళ్లుతున్నాడు. సిద్దేశ్ లాడ్(116)తో పాటు ఓపెనర్ అంగ్‌క్రిష్ రఘువంశీ(92)లు సైతం దంచడంతో ముంబై తొలి రోజు 385/3తో పటిష్ట స్థితిలో నిలిచింది.


## శుభాకాంక్షలు

## (WJI)వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, అక్రిడికేషన్ సమస్యల పరిష్కార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా తాడూరు కరుణాకర్, యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా శివనాద్రి ప్రమోద్ కుమార్ లు నియామకం అయిన సందర్భంగా వారికి మా తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు



ప్రజాతీర్పు జాతీయ దిన పత్రిక
హైదరాబాద్




## లక్కీ భాస్కర్.. ఆ అమ్మయి బాగానే క్లిక్కయ్యిందిగా.. అదే సమయంలో మూవీలో చిన్న రోల్ పోషించిన మానస చౌదరి..

## తండేల్ రిలీజ్ డేట్ వచ్చేసింది.. సాయి పల్లవి, చైతన్య కొత్త పోస్టర్ అదిరిపోయింది..



లవ్ స్టోరీ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నాగచైతన్య, సాయి పల్లవి జంట.. ఇప్పుడు మరోసారి తండేల్ చిత్రంతో అడియన్స్ ముందుకు రాబోతుంది. కార్తీకేయ 2 ఫేమ్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి క్యూరియాసిటీ నెలకొంది. ఇప్పటికే రిలీజ్ అయిన గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ అధికారికంగా ప్రకటించింది చిత్రయూనిట్. అక్కినేని నాగచైతన్య హీరోగా నటిస్తోన్న లేటేస్ట్ మూవీ తండేల్. కార్తీకేయ 2 వంటి హిట్ మూవీని తెరకెక్కించిన డైరెక్టర్ చందూ మొండేటి ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో చైతూ సరసన న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి కథానాయికగా నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. లవ్ స్టోరీ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న చైతూ, సాయి పల్లవి.. ఇప్పుడు మరోసారి జంటగా తండేల్ సినిమాతో అడియన్స్ ముందుకు రాబోతున్నారు. దీంతో ఈ మూవీపై మరింత క్యూరియాసిటి ఏర్పడింది. అలాగే ఈ సినిమా ఎప్పుడెప్పుడూ విడుదలవుతుందా అని ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. ఈ క్రమంలోనే తాజాగా చైతూ, సాయి పల్లవి అభిమానులకు స్పెషల్ సర్ ప్రైజ్ ఇచ్చారు మేకర్స్.

## సూర్య కంగువ స్టైల్ అదుర్స్





## నువ్వు నా హృదయాన్ని టచ్ చేశావ్.. టాలీవుడ్ హీరోయిన్ను ఆకాశానికి ఎత్తేసిన జ్యోతిక

దర్శకుడు రాజ్‌కుమార్ పరియాసామి అద్భుతంగా రూపొందించారని, జై భీమ్ తర్వాత తాను చూసిన మరో తమిళ క్లాసిక్ అమరన్ అని జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొంది. నటుడు శివకార్తికేయన్ నటనను కూడా ప్రశంసించారు జ్యోతిక. రీసెంట్ డేస్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ముఖ్యంగా ఈ దీపావళికి ప్రధానంగా మూడు సినిమాలు విడుదలయ్యాయి. అమరన్, క, లక్కీ భాస్కర్ సినిమాలు దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఈ మూడు సినిమాలు మంచి విజయుగాన్ని అందుకున్నాయి. ఇక అమరన్ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇది కూడా చదవండి : బుర్రపాడు గురూ ఇది.! యమదొంగలో ఉన్న ఈ చిన్నది.. ఆ బిగ్ బాస్ హాట్ బ్యూటీనా..! మేజర్ ముకుంద్ వరదరాజన్ పోరాట కథ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టింది. శివకార్తికేయన్-సాయి పల్లవి జంట నటించిన ఈ సినిమా థియేటర్లను దద్దరిల్లేలా చేస్తోంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020